సీఎం జగన్ పాలన భేష్

- మాలాంటి పేదలకు సీఎంగా జగనన్న మళ్లీ కావాలి
- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో లబ్ధిదారులు



రాయదుర్గంటౌన్: బ్రోచర్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండ: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

రాయదుర్గం టౌన్/రూరల్: మా లాంటి పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలతో అండగా ఉంటున్న జగనన్న పాలన బాగుంది. జగనన్ననే మళ్లీ సీఎంగా చేసుకుంటామని 5వ వార్డులో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమంలో లబ్ధిదారులు జయమ్మ, మొహమ్మద్ నూర్, రామలక్ష్మి తదితరులు అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, పట్టణ కన్వీనర్ అరవా శివప్పతో కలసి బుధవారం ఉదయం వై ఏపీ నీడ్స్ కార్యక్రమాన్ని విప్ 5వ వార్డులోని కేబీ ప్యాలెస్ రోడ్డులో నిర్వహించారు. లబ్ధిదారుల వెళ్లి గత ఎన్నికల్లో చంద్రబాబు హామీలిచ్చి మోసం చేసిన తీరు, ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీలు నెరవేరుస్తూ ఎలా పాలిస్తున్నారో ఆధారాల సహా విప్ వివరించారు. విప్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నరేళ్లలో సీఎం జగనన్న ప్రతి ఇంటికీ రూ.లక్షల్లో లబ్ధి చేకూర్చారన్నారు. చంద్రబాబు లాంటి నయవంచకుడు, మోసగాడి మాటలను నమ్మి ప్రజలు సంక్షేమాన్ని దూరం చేసుకోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు డిష్ గోవిందు, పొరాళ్ల గోవిందరాజులు, షబ్బీర్, షబ్బీర్, కోఆప్షన్ సభ్యుడు నజీర్, సచివాలయాల కన్వీనర్ బుజ్జి, వార్డు ఇన్‌చార్జ్‌లు బషీర్ అహ్మద్, ఏటూరి మహేష్, కొలిమి ఆనంద్, పవన్ కుమార్, ఓబ, రఫీక్ అహ్మద్, దస్తగిరి, రఫీక్, వంశీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం మండలంలోని చదం గొల్లలదొడ్డి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జడ్పీటీసీ మల్లికార్జునతో కలసి గ్రామంలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ హొన్నే మల్లికార్జున అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు చదం గొల్లల దొడ్డి సచివాలయ పరిధిలో వైఎస్సార్‌పీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.20 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. అదే టీడీపీ పాలనలో మీ గ్రామం కోసం ఎంత ఖర్చు చేసిందో కాలవ శ్రీనివాసులును మీరే ప్రశ్నించాలన్నారు. మంచి చేసే వారెవరు? మోసం చేసే వారెవరు ? అనే విషయాన్ని మీరు గుర్తెరిగి , మీ కుటుంబాలకు మంచి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశులు, నాయకులు పల్లేపల్లి ముత్తప్ప, తమ్మప్ప, కెంబేరు తిమ్మప్ప, వంకాయల నాగప్ప, తిప్పేస్వామి, తిమ్మరాజు, విజయ్ , హరిశ్చంద్రనాయక్, ఆవులదట్ల ప్రహ్లాద , వేపరాల గామన్న, వెంకటస్వామి, కొండాపురం ఎంపీటీసీ శివప్ప, వీరాపురం మహేష్ , మల్లాపురం చంద్రశేఖర్‌రెడ్డి, ఈఓపీఆర్డీ రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగనే సీఎంగా కొనసాగాలి

ఉరవకొండ: పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే జగనే సీఎంగా కొనసాగాలని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం ఉరవకొండ సచివాలయం–2 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బజారులోని బాబా ఫక్రుద్దీన్ జెండా కట్ట వద్ద పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం సచివాలయ పరిధిలో నాలుగున్నరేళ్లలో సంక్షేమం, అభివృద్ధి బోర్డును మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్, ఎంపీటీసీ ఈడిగప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశ్వ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి పారదర్శకంగా జరుగుతున్నాయన్నారు. ఒక్క ఉరవకొండ సచివాలయం –2 పరిధిలోనే రూ.48.21 కోట్లు డీబీటీ, నాన్‌డీబీటీ ద్వారా మంజూరు కావడం గొప్ప విషయమన్నారు. దాదాపు 8,760 మంది లబ్ధిదారులు పథకాలను సద్వినియోగం చేసుకున్నారన్నారు. ప్రతి ఒక్కరూ మరోసారి జగనన్నను ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ చంద్రమౌళి, ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేష్, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, పార్టీ నాయకులు అన్వర్, అయ్యార్ దాదు, శర్మాస్, జిలాన్, పామిడిసలీం, వన్నూర్ సాబ్, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజులు పాల్గొన్నారు.



కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో ముదిగల్లు సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్'

వజ్రకరూరు: మండల కేంద్రంలో గురువారం వై పీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వ హించనున్నట్లు సర్పంచు మోనాలిసా బుధవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి హాజరవుతారన్నారు. గ్రామ సచివాలయం–1లో సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన అనంతరం మెయిన్ బజార్ లో పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరిస్తారన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతి నిధులు, నాయకులు, అధికారులు హాజరు కావాలన్నారు.

కూడేరు: 'వై ఏపీ నీడ్స్ జగన్ ' కార్యక్రమాన్ని గురువారం ఉదిరిపికొండలో నిర్వహించనున్నట్లు సర్పంచ్ నాగమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి బుధవారం తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వలంటీర్లు, గృహసారథులు, జేసీఎస్ కన్వీనర్లు, పార్టీ నేతలు హాజరు కావాలన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌తోనే సంక్షేమ పాలన

రాయదుర్గంటౌన్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి) కార్యక్రమాన్ని పట్టణంలోని చౌడమ్మగుడి ఏరియాలో 4వ సచివాలయ పరిధిలోని 6,9 వార్డుల్లో బుధవారం సాయంత్రం నిర్వహించారు. తొలుత 4వ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును వార్డు కౌన్సిలర్ అరవా రేఖ, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషాతో కలసి ఆమె ప్రారంభించారు. అనంతరం వార్డులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్లతో కలిసి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, కౌన్సిలర్లు పద్మజ, శారదమ్మ, ఫకృద్దీన్, డిష్ గోవిందు, శ్రీనివాసరెడ్డి, చన్నవీరప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, దివాకర్, గంగాధర్, బషీర్, నిజాముద్దీన్, రామకృష్ణ, సచివాలయాల కన్వీనర్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని కల్లుదేవనహళ్లి సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పద్మ, మండల కన్వీనర్ రామాంజనేయులు, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు వన్నూరుస్వామి, రామాంజి, వీరన్నగౌడ్, గాదిలింగ, నబీసాబ్ తదితరలు పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని కె.కొత్తపల్లి గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, కణేకల్లు పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, మండల అగ్రి బోర్డు చైర్మన్ ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, నాయకులు డాక్టర్ సోమన్న, హనుమంతరావు, కుందా హనుమంతరెడ్డి, శివయ్య , రామాంజనేయులు, గోపాల్ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లులో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్లు కుర్రా రాము, హేమావతి, పార్టీ నాయకులు నరేంద్రరెడ్డి, కేశవరెడ్డి, గోవిందరెడ్డి, భీమలింగ, పురుషోత్తం, శ్రీరాములుతో కలసి వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు గ్రామ సచివాలయ ఆవరణలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామంలోని 4,5 వార్డుల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని చిన్నంపల్లిలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ, పార్టీ మండల కన్వీనర్ శిన్నయాదవ్, నాయకులు సోమశేఖర్, రామకృష్ణ, ముత్యాలు పాండురంగప్ప, చెన్నమల్లి, అరులయ్య, ఈరన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ జి.పూజ, నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, జిన్నా మల్లి , రెడ్డెప్ప, ఎంపీటీసీ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల కేంద్రంలో బుధవారం రాష్ట్రానికి జగనే ఎందుకు సీఎం కావాలనే కార్యక్రమం నిర్వహించారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సచివాలయ మండల కన్వీనర్ ఈ.రాము ,నాయకులు పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని గొటుకూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు తుప్పటి అశ్విని, సర్పంచ్ ఆశాలత, సచివాలయ కన్వీనర్ హనుమంతరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, సింగిల్‌విండో అధ్యక్షుడు గంగాధర్, నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని గంగవరం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, సర్పంచ్ రోజా, ఎంపీటీసీ ప్రసాద్, నాయకులు, సచివాలయ అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

బొమ్మనహాళ్: మండలంలోని బొల్లనగుడ్డం గ్రామానికి చెందిన సుగుణమ్మ అనే మహిళకు మంజూరైన రూ.65 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కందేపల్లి రమేష్, సర్పంచ్ గాధిలింగ, నాయకులు వంశీ, వన్నూరుస్వామి, రామంజి, దివాకర్ పాల్గొన్నారు.

ఉమ్రా యాత్రికులకు సత్కారం



ఉమ్రా యాత్రకు వెళ్తున్న వారిని సత్కరిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: ఉమ్రా యాత్రకు (మక్కా, మదీనా) వెళ్తున్న వైఎస్సార్ సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సునార్ ఇస్మాయిల్, 25వ వార్డు కౌన్సిలర్ నసీమాబానుతో పాటు కుటుంబ సభ్యులను బుధవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు ఫకృద్దీన్, షబ్బీర్, డిష్ గోవిందు, తాశ సాబిరాబీ, లుబ్నాగజాల, కోఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు నిజాముద్దీన్, బషీర్ అహ్మద్, గంగాధర్ పాల్గొన్నారు.

అడవులను కాపాడుకుందాం

కుందుర్పి: వేసవిలో అడవులకు నిప్పు పడకుండా పశువుల కాపర్లు, పరిసర గ్రామాల ప్రజలు తోడ్పాటునివ్వాలని జంబుగుంపల అటవీశాఖ బీట్ ఆఫీసర్ పరమేశ్వరప్ప సూచించారు. బుధవారం అటవీశాఖ పరిసర గ్రామాల ప్రజలు, పశువుల కాపర్లకు వేసవిలో అడవులకు నిప్పు పడకుండా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కాపర్లు నిర్లక్ష్యంగా పచ్చని చెట్లకు నిప్పు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అడవుల్లో ఎవరైనా ఇసుక తరలిస్తే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండండి



మాట్లాడుతున్న సెబ్ సీఐ సోమశేఖర్

కళ్యాణదుర్గం రూరల్: విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండలని సెబ్ సీఐ సోమశేఖర్ సూచించారు. పట్టణ పరిధిలోని వివేకనంద కళాశాలలో బుధవారం ఇంటర్ విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం వల్ల నష్టాలు, బాల్య వివాహాల కట్టడిపై అవగాహన కల్పించారు. సీడీపీఓ లక్ష్మి ప్రసన్న, ఎంఈఓ బాబు, చైల్డ్ డెవలప్‌మెంట్ సూపర్‌వైజర్ నాగలక్ష్మితో కలసి సీఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే బాల్య వివాహాల వల్ల బాలికల జీవితం నాశనం అవుతుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జగనాథ్, సెబ్ ఎస్ఐ కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి



మాట్లాడుతున్న అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ

కూడేరు: 'ఫ్యామిలీ ఫిజీషియన్' ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ సుజాత వైద్య సిబ్బందికి సూచించారు.బుధవారం మండలంలోని అరవకూరులో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ క్రిష్ణసౌమ్యరెడ్డి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమాన్ని అడిషనల్ డీఎం అండ్‌హెచ్‌ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజారోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం మాధవి, ఆవా వర్కర్లు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి విరాళం

కళ్యాణదుర్గం: విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి పట్టణానికి చెందిన సి.నరసింహాస్వామి విరాళం అందజేశారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో బుధవారం ఆయన రూ.10,120 నగదును సంఘం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శివప్రసాద్, తిప్పేస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

విడపనకల్లు: సమస్యల పరిష్కారమే ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ సమావేశ భవనంలో బుధవారం విడపనకల్లు సచివాలయం–1,–2, వేల్పుమడుగు సచివాలయం పరిధిలో ఇటీవల నిర్వహించిన 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఎంత వరకూ పరిష్కరించాలో తెలుసుకునేందుకు మాజీ ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గడప గడపలో వచ్చిన సమస్యల పరిష్కరించడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా ప్రతి సచివాలయానికీ రూ.20 లక్షలు మంజూరు చేశారన్నారు. శాఖల వారిగా సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి హౌసింగ్ బిల్లులు, డ్రైనేజ్, విద్యుత్, తాగునీరు, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల సమస్యలు 96శాతం పూర్తి చేశామని అధికారులు సమాధానమిచ్చారు. విశ్వ మాట్లాడుతూ విడపనకల్లులో పార్టీలకతీతంగా అర్హులందరికీ నాలగైదు రోజుల్లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, సర్పంచు మోదుపల్లి రామాంజనేయులు, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దారు ఈరమ్మ, ఈఓఆర్డీ సత్యబాబు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు సుంకన్న, మాజీ సర్పంచు కరణం భీంరెడ్డి, దేశాయ్ చంద్రనాథ్, సిద్దార్థ, బీసీ సెల్ మండల నాయకులు గిరిబాబు, బెస్త ఎర్రిస్వామి, కోఆప్షన్ సభ్యుడు లతీఫ్, ఎంఎల్ఓ కుళ్లాయిస్వామి, పంచాయతీ కార్యదర్శి బాషా, ఉప సర్పంచు ఓబుళమ్మ, కేశన్న, డిష్ వెంకటేశులు, దాసరి వెంకటేశులు,సచివాలమ సిబ్బంది, వలంటీర్లు, పాల్గొన్నారు.

స్థలాన్ని సర్వే చేయండి

కళ్యాణదుర్గం: అంబేడ్కర్ భవన స్థలాన్ని సర్వే చేయాలని దళిత, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో బుధవారం ఆయా సంఘాల నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అంబేడ్కర్ భవన స్థలాన్ని సర్వే చేయించేందుకు వస్తే దళిత, గిరిజనులను దుర్భాషలాడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళనకు దిగారు. పట్టణ సీఐ హరినాథ్, ఎస్ఐ యువరాజ్ సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా అక్కడి నుంచి పంపించేశారు. అయితే వారు పట్టణ పోలీసు స్టేషన్ వద్దకు చేరుకుని బైఠాయించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని సర్వేపై డీటీ నాగరాజుతో చర్చించారు. త్వరలో సర్వే చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో దళిత, గిరిజన సంఘాల నాయకులు గూబనపల్లి నాగరాజు, తిప్పేస్వామి నాయక్, ఆర్‌కే రాజు, గురుమూర్తి, ఆర్‌కే అలెగ్జాండర్, విలియమ్స్, దొణతిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

వజ్రకరూరు: మండలంలో చోరీలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన మాట్లాడారు. రాగులపాడు గ్రామానికి చెందిన నిందితులు కురుబ సురేష్, కురుబ సుధాకర్, కురుబ భీమన్నను బుధవారం మధ్యాహ్నం రాగులపాడు క్రాస్ వద్ద అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.94 వేలు విలువ చేసే సామగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. రాగులపాడు గ్రామానికి చెందిన రైతు వడ్డె రవీంద్ర పొలంలో నిందితులు 20 స్ప్రింకర్లు, 20 పైపులు చోరీకి పాల్పడ్డారన్నారు. అలాగే తట్రకల్లు, కొనకొండ్ల గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి 120 కిలోల కాపర్ వైరును ఎత్తుకెళ్లారన్నారు. అదేవిధంగా పాల్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు విద్యుత్ మోటార్లు, రెండు స్టాటర్లను చోరీ చేశారన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటనారాయణ,హెడ్‌కానిస్టే బుల్‌రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతోనే సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న ఎంపీపీ పెద్దన్న

బెళుగుప్ప: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈఓఆర్డీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ మెంబర్లు, సహకార సంఘాల అధ్యక్షులు కలసి కరువు మండలాల జాబితాలో బెళుగుప్పను చేర్చేలా సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. గ్రామాల రీసర్వేతో చేకూరే లబ్ధిని డిప్యూటీ తహసీల్దార్ మహబూబ్ పీరా వివరించారు. హౌసింగ్ లబ్ధిదారులకు బిల్లులను ఎప్పటికప్పుడు చెల్లించి నిర్మాణాలు పూర్తి చేయాలని ఏఈ శివారెడ్డికి సభ్యులు సూచించారు. ఆర్‌టీసీ బస్సులను కళ్యాణదుర్గం డిపో నుంచి అదనపు సర్వీసులు నడపాలని, బెళుగుప్పలో శ్మశాన వాటికకు సీసీ రహదారి ఏర్పాటు చేయించాలని, గ్రామాల్లో గృహాల మీద ఉన్న విద్యుత్ లైన్లు మార్పు చేయించాలని సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ హరికృష్ణ, వైద్యాధికారి రిషికేష్, వెటర్నరీ వైద్యాధికారి రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సురేఖ, ఏఓ పృథ్వీసాగర్, ఏఈ గంగాధర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అధికారులు సమయపాలన పాటించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ

బొమ్మనహాళ్: మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు సమయానికి రావాలని ఎంపీపీ యు. పద్మ సూచించారు. బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు సమావేశం ఉందని వారం రోజుల క్రితమే అన్ని శాఖల అధికారులకు సర్క్యులర్ పంపించినా అధిక శాతం మంది అధికారులు మధ్యాహ్నం 12 గంటలైనా సమావేశానికి హాజరుకాకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లతో పాటు పాలక మండలి సభ్యులు అధికారులు వచ్చేంతవరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇకమీదట ఆలా జరగకుండా సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వివిధ దశల్లో ఉన్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌ను సెప్టెంబర్ నెల చివరిలోగా పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయాలన్నారు. తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యలు ఏవైనా ఉంటే ఆయా సచివాలయాల్లో నిర్వహించే స్పందన కార్యక్రమం దృష్టికి తీసుకురావాలన్నారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని పలువురు సభ్యుల కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగరత్నమ్మ, రమేష్, ఈఓపీఆర్‌డీ విజయమ్మ, ఏఓ సాయికుమార్, ఏఈ గోవర్ధన, విద్యుత్ ఏఈ లక్ష్మీరెడ్డి, పశువైద్యాధికారి వెంకట్‌రెడ్డి, పీఆర్ జేఈ జగదీష్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చైతన్య కుమార్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నేడు ఎంపీపీ పదవికి ఎన్నిక

ఉరవకొండ: ఉరవకొండ ఎంపీపీ చందా చంద్రమ్మ వ్యక్తిగత కారణాలతో ఇటీవల రాజీనామా చేయడంతో.. ఎంపీపీ స్థానానికి గురువారం ఎన్నికలు జరగనున్నాయి. నియోజకవర్గంలో బీసీ, బడుగు, బలహీన వర్గాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ వారికి పదవులు కట్టబెడుతున్న పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి మరోసారి ఎంపీపీ పీఠంపై బీసీలకు అవకాశం కల్పించనున్నారు. ఎంపీపీ స్థానానికి జరిగే ఎన్నిక దాదాపు ఏకగ్రీవం కావడంతో వైస్ ఎంపీపీగా కొనసాగుతున్న వాల్మీకి వర్గానికి చెందిన వెలిగొండ నరసింహులు ఎన్నిక లాంచనం కానుంది. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం జోనల్ చైర్మన్ ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఎంపీపీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎంపీ తలారి రంగయ్య హాజరు కానున్నారు.

వైద్యాధికారిణి బాధ్యతల స్వీకరణ



క్రిష్ణసౌమ్యరెడ్డి

కూడేరు: మండల వైద్యాధికారిణిగా క్రిష్ణసౌమ్యరెడ్డి నియమతులయ్యారు. బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. మొట్టమొదటగా ఆమె ఇక్కడ డాక్టర్‌గా నియామకవడంతో పీహెచ్‌సీ సిబ్బంది సాదరంగా స్వాగతం పలికి అభినందించారు. ఇక్కడ పని చేస్తున్న డాక్టర్ సరిత ఉన్నత చదువుకు వెళ్లారు. సౌమ్యరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి, సిబ్బందిని సమన్వయ పరుచుకుని వైద్య సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు.

రైతులను ఆదుకోండి

కూడేరు: వర్షాభావం నేపథ్యంలో కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని సీపీఐ, రైతు సంఘం నేతలు బుధవారం కూరులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శేషారెడ్డికి అందజేశారు.కార్యక్రమంలో నేతలు గోపాల్, మనోహర్, రమణ, నారాయణమ్మ, మలరాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



కూడేరు: పుస్తక పఠనం చేయిస్తున్న గ్రంథాలయాధికారిణి రాధ



బెళుగుప్ప: గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు



కణేకల్లు: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కూడేరు: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయాధికారిణి రాధ అన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, పాఠకులు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

బెళుగుప్ప: పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు ప్రతిభను పెంపొందించుకోవచ్చని గ్రంథాలయశాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని పుస్తక పఠనం చేశారు. ప్రతి విద్యార్థీ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని గ్రంథాలయ అధికారి విద్యార్థులకు సూచించారు.

కణేకల్లు: పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంచుకోవాలని కణేకల్లు గ్రంథాలయాధికారి వన్నూరుస్వామి సూచించారు. వారోత్సవాల్లో భాగంగా కణేకల్లులోని గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. మార్కెట్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పుస్తక ప్రదర్శనను సందర్శించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.